652) సామంతం

ప॥ దాసవర్గములకెల్లా దరిదాపు మీరె కాన। వాసికి నెక్కించరాదా వసుధలో మమ్మును॥

చ॥ సేనాధిపతి నీవు చేరి విన్నవించరాదా। శ్రీనాథునికి నేము సేసేవిన్నపము।
ఆనుక భాష్యకారులు అట్టె మీరు చేయరాదా। మానక విన్నపము మామనవిచనవులు॥

చ॥ వేయినోళ్ళభోగి నీవు విన్నపము సేయరాదా। వేయేసిమావిన్నపాలు విష్ణునికిని।
ఆయితమై గరుడడ అట్టె మీరు జేయరాదా। యేయెడ విన్నపము మా కేమివలసినాను॥

చ॥ దేవులమ్మ యిందిర మాదిక్కై విన్నవించరాదా। శ్రీవేంకటపతికి చిత్తమందను।
ఆవేళ శేషాచలము అట్టె మీరు జేయరాదా। యీవేళ మావిన్నపము లీడేరె నికను॥